ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 16.09.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మత్తు పదార్థాల వ్యతిరేక టాస్క్ ఫోర్స్ రెండవ జాతీయ సదస్సును కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు.
2. ఉత్తరాఖండ్ లో భారీ వర్షాల వల్ల నెలకొన్న పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్ షా - ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ ధామి కి ఫోన్ చేసి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
3. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ CBSE, పది, 12వ తరగతి బోర్డ్ పరీక్షలకు హాజరు కావాలంటే విద్యార్థులకు 75 శాతం హాజరు తప్పనిసరి అని పేర్కొంది.
4. భారత చెస్ గ్రాండ్‌మాస్టర్ వైశాలి - ఫిడే మహిళల గ్రాండ్ స్విస్ టైటిల్ ను గెలుచుకుంది.

**AMIT SHAH**

మత్తు పదార్థాల వ్యతిరేక టాస్క్ ఫోర్స్ రెండవ జాతీయ సదస్సును కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారు. మాదక ద్రవ్యాల నుంచి దేశాన్ని విముక్తి చేయాలన్న ప్రధాని ఆశయ సాధనకు ఈ సదస్సులో మార్గాలు అన్వేషిస్తారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన దాడుల్లో దొరికిన 4 వేల 794 కోట్ల రూపాయల విలువైన మాదక ద్రవ్యాలను ధ్వంసం చేస్తారు.

**NSD**

**UTTARAKHAND RAIN**

ఉత్తరాఖండ్ లోని సహస్త్రధార ప్రాంతంలో గత రాత్రి కురిసిన భారీ వర్షం వల్ల సాధారణ

జనజీవనం అస్తవ్యస్తమైంది. కర్లీ గార్డ్ ప్రాంతంలో రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రధాన మార్కెట్ లోని రెండు, మూడు హోటళ్లు, 8 దుకాణాలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. అక్కడ సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. పాలనా యంత్రాంగం సుమారు వంద మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. నిన్న సాయంత్రం నుండి నగరం లోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. డెహ్రాడూన్ లోనూ, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అక్కడ వాతావరణ శాఖ పసుపు హెచ్చరిక జారీ చేసింది. హఠాత్ వర్షాల దృష్ట్యా డెహ్రాడూన్ నైనిటాల్ జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఈరోజు మూసివేశారు.

**NSD**

**PM SHAH UTTARAKHAND**

ఉత్తరాఖండ్ లో భారీ వర్షాల వల్ల తలెత్తిన పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్ షా ఈరోజు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ ధామి కి ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. ఆ రాష్ట్రానికి సాధ్యమైన అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తామని వారు హామి ఇచ్చారు. ఈ విపత్తు సమయంలో కేంద్రం రాష్ట్రానికి అండగా నిలుస్తుందని చెప్పారు. అందుకు ముఖ్యమంత్రి పుష్కర్ ధామి ప్రధానమంత్రికి, హోం మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వారి మార్గదర్శకత్వం, మద్దతుతో రాష్ట్రంలో సహాయ చర్యలు వేగంగా జరుగుతున్నాయని, వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పాలనా యంత్రాంగం చురుగ్గా పనిచేస్తోందని, సహాయ కార్యకలాపాలు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని పుష్కర్ ధామి తెలియజేశారు.

**NSD**

**DAY MAURITIUS-PM-DELHI**

మారిషస్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్ చంద్ర రామ్ గులమ్ ఈరోజు న్యూఢిల్లీలోని రాజ్ ఘాట్ లో మహాత్మ గాంధి సమాధి వద్ద నివాళులర్పించారు. ఆయన సదైవ్ అటల్ ను కూడా

సందర్శించి మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్ పాయ్ కి కూడా నివాళులర్పించారు. అనంతరం, ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ను కలిశారు. రామ్ గులమ్ ఈ మధ్యాహ్నం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుస్తారు. నూతన పార్లమెంట్ భవనాన్ని సందర్శిస్తారు. డాక్టర్ రామ్ గులమ్ – తిరుపతి, ముంబై, వారణాశి, అయోధ్య, డెహ్రాడూన్ పర్యటన పూర్తి చేసుకున్న అనంతరం నిన్న న్యూఢిల్లీ చేరుకున్నారు. ఈరోజు తన 8 రోజుల భారత పర్యటన ముగించుకుంటారు.

**NSD**

**CBSE**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ CBSE పది, 12వ తరగతి బోర్డ్ పరీక్షలకు హాజరు కావాలంటే విద్యార్థులకు 75 శాతం హాజరు తప్పనిసరి అని పేర్కొంది. ఇటీవల CBSE ఫలితాల వెల్లడికి 'ఇంటర్నేషనల్ అసైన్‌మెంట్'ను తప్పనిసరి చేసింది. అయితే, తరగతులకు సరిగా హాజరుకాని విద్యార్థులు ఈ అసైన్‌మెంట్లను పూర్తి చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బోర్డు గుర్తించింది. ఈ నేపథ్యంలో, విద్యార్థులు అసైన్‌మెంట్లను సమర్థంగా పూర్తి చేయాలంటే వారికి తగినంత హాజరు శాతం ఉండటం అవసరమని భావించింది. అందుకే, ప్రతి విద్యార్థికి 75 శాతం అటెండెన్స్ నిబంధనను కఠినంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు CBSE తెలిపింది.

**NSD**

**CBDT ITR EXTENSION**

2025-26 మదింపు సంవత్సరానికి గాను ఆదాయ పన్ను విభాగం ఐటీ రిటర్నుల గడువును నేటి వరకు పొడిగించింది. సెప్టెంబరు 15 తోనే గడువు ముగియాల్సి ఉండగా.. ఒక రోజు గడువును పొడిగిస్తు న్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు - సీబీడీటీ సోమవారం అర్ధరాత్రి ప్రకటించింది. మరోవైపు, సెప్టెంబరు 15 నాటికి దాదాపు 7 కోట్లకు పైగా రిటర్నులు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు . రిటర్నుల దాఖలుకు గడువును గతంలో జులై 31 నుంచి సెప్టెంబరు 15 వరకు పెంచారు.

**NSD**

**MORN. SHIVRAJ-RABI ABHIYAAN**

దేశంలో రైతులు , శాస్త్రవేత్తల కృషి , ప్రభుత్వ విధానాలతో వ్యవసాయం 3.7 శాతం వృద్ధి చెందుతోందని, ఇది ప్రపంచంలోనే అత్యధికమని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన జాతీయ వ్యవసాయ సదస్సు.. రబీ అభియాన్ 2025లో ఆయన మాట్లాడుతూ ... దేశం, రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్రాలు కలిసి పనిచేస్తాయని చెప్పారు. నకిలీ ఎరువులు , విత్తనాలు, పురుగుమందులతో మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చౌహాన్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ రెండు రోజుల జాతీయ వ్యవసాయ సదస్సు.. రబీ అభియాన్ 2025ను 'ఒక దేశం - ఒక వ్యవసాయం - ఒక బృందం' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు.

బైట్ ... శివరాజ్ సింగ్ చౌహాన్

**NSD**

**VAISHALI CHESS**

భారత చెస్ గ్రాండ్‌మాస్టర్ వైశాలి రమేశ్‌బాబు - ఫిడే మహిళల గ్రాండ్ స్విస్ టోర్నీలో విజేతగా నిలిచింది. నిన్న జరిగిన ఆఖరి రౌండ్ లో ఆమె.. ప్రపంచ మాజీ చాంపియన్ టాన్ జోంగ్యీతో గేమ్ ను డ్రా చేసింది. ఈ డ్రాతో పాయింట్ల పట్టికలో వైశాలి 8 పాయింట్లతో రష్యా కు చెందిన క్యాటరీనా లాగ్నోతో సమానంగా నిలిచింది. కానీ టై బ్రేక్ స్కోరు పరంగా వైశాలి టైటిల్ నెగ్గింది. ఈ టైటిల్ గెలవడం వైశాలికి ఇది వరుసగా రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్రమోది ఫిడే మహిళల గ్రాండ్ స్విస్ 2025 టైటిల్ ను గెలుచుకున్నందుకు వైశాలికి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని మోదీ ఆకాంక్షించారు.

**NSD**

**IMD WEATHER**

దేశ ఈశాన్య రాష్ట్రాలు – బిహార్, జార్ఖండ్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, మరఠ్వాడా, పశ్చిమ బెంగాల్ లో అక్కడక్కడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. చత్తీస్ గడ్, తూర్పు ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తర కర్నాటక, రాయలసీమ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, తెలంగాణ, ఉత్తరాఖండ్, విదర్భల్లో కూడా ఇటువంటి పరిస్థితులే ఉంటాయని ఆ శాఖ తెలిపింది. జమ్మూ కశ్మీర్, లద్ధాఖ్, గిల్టిట్, బల్టిస్థాన్, ముజఫరాబాద్, జార్ఖండ్, ఒడిస్సాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

## AMIT SHAH

Union Home Minister Amit Shah will inaugurate second National Conference of Anti-Narcotics Task Force (ANTF) Heads of States and Union Territories in New Delhi today. The conference will serve as a strategic platform to reinforce Prime Minister Narendra Modi's commitment to a Drug-Free India and to formulate a roadmap to achieve this goal. The Home Minister said in a social media post that he will also destroy drugs worth four thousand 794 crore rupees on the occasion to mark the inauguration of a Drug destruction drive. The theme of the conference, being organized by Narcotics Control Bureau, is United Resolve, Shared Responsibility.

**<><><>**

In Uttarakhand, late-night torrential rain in the Sahastradhara area of Dehradun has disrupted normal life. Roads in the Curligard area have been damaged, while two to three hotels and around seven to eight shops in the main market have suffered structural damage. Rescue and relief operations are underway, with approximately 100 people safely evacuated by the administration. Several parts of the city have been experiencing continuous rainfall since yesterday evening. The Met Department has issued a yellow alert, forecasting moderate to heavy rain across Dehradun and other parts of the state. In view of the rain alert, all schools and Anganwadi centres in Dehradun and Nainital districts have been closed for the day.

**<><><>**

The Central Board of Secondary Education (CBSE) has said that 75 per cent attendance is mandatory for students to appear in the class 10th and 12th board exams. The CBSE in its notice said that student's

attendance will now be directly tied to internal assessment, making regular participation essential across the two-year academic cycle. It added that students who do not follow the mandatory criteria, will not be allowed to appear in the board exams. The board also clarified rules for choosing additional subjects. It also warned schools against offering subjects, for which they lack trained teachers, laboratories, or approval, stating that students cannot take such subjects as main or additional papers.
**<><><>**

**RAJADURAI DP-I 16.09.2025**
**PM SHAH UTTARAKHAND**

Prime Minister Narendra Modi and Home Minister Amit Shah spoke with Uttarakhand Chief Minister Pushkar Singh Dhami over the phone today to get a detailed update on the situation arising from heavy rainfall in Uttarakhand. The Prime Minister as well as the Home Minister assured all possible assistance to the state and said that the central government stands firmly with the state in this hour of disaster. Chief Minister Pushkar Singh Dhami expressed gratitude to the Prime Minister and the Home Minister, stating that with their guidance and support, relief operations in the state will be conducted more swiftly. Mr. Dhami informed that the administrative machinery is fully active in the affected areas, and rescue and relief operations are being carried out on a war footing.

**<><>BHANU/DIPENDRA/RAHISUDDIEN/1025**

**TRIPTI MP- I 16.09.2025**
**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over North-Eastern states, Bihar, Jharkhand, Konkan, Goa, Madhya Maharashtra, Marathwada and West Bengal today. Similar conditions are expected over Chhattisgarh, East Uttar Pradesh, Himachal Pradesh, North Interior Karnataka, Rayalaseema, Tamil Nadu, Puducherry, Karaikal, Telangana, Uttarakhand and Vidarbha today. The weather department also predicted thunderstorms accompanied by lightning and gusty winds over Jammu-Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Jharkhand and Odisha today.
**<><><> SAMARTH/RAHISUDDIEN/0721**

**RAJADURAI DP-I 16.09.2025**

**PM VAISHALI CHESS**

Prime Minister Narendra Modi today congratulated Vaishali Rameshbabu on winning the FIDE Women's Grand Swiss 2025. In a social media post, Mr Modi wrote, Vaishali Rameshbabu's passion and dedication are exemplary. The Prime Minister also extended his best wishes for Ms Rameshbabu's future endeavours.

**MORN. SHIVRAJ-RABI ABHIYAAN**

Union Agriculture Minister Shivraj Singh Chouhan has said, with the hard work of farmers and scientists, and the policies of the government, agriculture in the country is growing at 3.7 percent, the highest in the world. Addressing the National Agriculture Conference - Rabi Abhiyan 2025 in New Delhi yesterday, Mr Chouhan said, States and the Centre will continue working together for the welfare of the nation and farmers. Mr. Chouhan assured farmers that strict action will be taken against those responsible for spurious fertilisers, seeds, and pesticides. He added, only biostimulants (plant growth enhancers) that meet all standards and benchmarks will now be allowed for sale. The two-day National Agriculture Conference - Rabi Abhiyan 2025, inaugurated by the Minister is being organized under the theme of 'One Nation - One Agriculture - One Team'.

**CB/PRIYA/0446**

**TRIPTI::CR MP-I 16.09.2025**

**CBDT ITR EXTENSION**

The Central Board of Direct Taxes has decided to further extend the due date for filing the Income Tax Returns (ITRs) for Assessment Year (AY) 2025-26 for one day. The due date for for filing the ITRs has been extended till today. Income Tax India informed this in a social media post late last night. Originally the due date for filing of ITRs was 31st July, which was extended up to 15th September. Earlier, the Income Tax Department said, over 7 crore income tax returns have already been filed for the Assesment Year 2025-26.

<><> **CB/IANS/0518**

**RAJADURAI DP-I 16.09.2025**

**DAY MAURITIUS-PM-DELHI**

Prime Minister of Mauritius, Dr Navinchandra Ramgoolam today paid tribute to Mahatma Gandhi at Rajghat in New Delhi. He also visited Sadaiv Atal and paid tributes to former Prime Minister Atal Bihari Vajpayee. Later, the Mauritius Prime Minister called on Vice President of India C P Radhakrishnan. He will also call on President Droupadi Murmu this afternoon and visit the New Parliament Building. Dr Ramgoolam, arrived in New Delhi yesterday after completing his visit to Tirupati, Mumbai, Varanasi, Ayodhya and Dehradun. He concludes his eight-day state visit to India today.

<><>DIPENDRA/1148